# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 23 | జూన్ | 2025 | పేజీలు: 4





జీవో 49ను టైగర్ కారిడర్‌ను రద్దు చేయాలి 2






- దశాబ్దాలుగా నష్టపోతున్న
- పాత ఖానాపూర్ తాలూకా తీరు
- చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఎలా అన్న చందంగా పోరాటం
- నిరాశ నిస్పృహలతో ప్రజలు

# స్థానిక నాయకత్వ లోపం అభివృద్ధికి శాపం

4



## సబ్సిడీ సిలిండర్‌తో .. సీఎన్‌జీ వాహనాలకు గ్యాస్ నింపితే కఠిన చర్యలు

4

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**పట్టణ ఎస్సై జి రాజశేఖర్**

**రామకృష్ణాపూర్, జూన్ 22,(ప్రజాజ్యోతి):** గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ సూచించారు.రామకృష్ణాపూర్ పట్టణం లోని కనకదుర్గ కాలనీలోని వారాంతపు సంత వద్ద మత్తు పదార్థాలు వద్దు -ఆరోగ్యం, జీవితం ముద్దు' అనే అంశంపై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై

..మిగతా 2లో

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



జీవితం అంధకారమవుతుందని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. ఎక్కడైనా ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లాంటివి అమ్మినా, సేవించిన పోలీసులకి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జి రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, జంగు, బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్, సునీల్, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం
## అన్నిదాలకంటే అన్నదానం గొప్పది




**బెల్లంపల్లి,జూన్ 22 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 331వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈరోజు దాతలు పేరు చెప్పుకోని శాశ్వత(గుప్తా దాత) మరియు అమ్మ ఒడి శాశ్వత సభ్యులు పైడాకుల శ్రీధర్, మాటూరి వర ప్రసాద్ గార్ల సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 331వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,మల్లక్క,గన్నేవరం తిరుమల చారి, మాటూరి వర ప్రసాద్,కమల్ బజాజ్, హనుమాండ్ల సాయి కుమార్, ఏజాజ్,ఎండీ యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.



# జీవో 49ను టైగర్ కారిడర్‌ను రద్దు చేయాలి

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అడవుల నుండి దూరం చేసే కుట్ర
### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్) రాష్ట్ర అధ్యక్షులు మాజీ భద్రాచలం ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు



**కొమరం భీం జిల్లా ప్రతినిధి , జూన్ 22 (ప్రజాజ్యోతి):** కొముురం భీం జిల్లాలో టైగర్ కంజర్వేషన్ పేరుతో ఆదివాసీలు సాగుచేస్తున్న భూముల నుండి, వారు నివసిస్తున్న ప్రాంతాలనుండి దూరం చేసి కార్పొరేట్ కంపెనీలకు అడవులను కట్టబెట్టేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో 49 తీసుకొచ్చాయని జీవో 49 టైగర్ కారిడర్ ను రద్దు చేయాలనీ పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని పోడు పట్టాలకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్) రాష్ట్ర అధ్యక్షులు మాజీ భద్రాచలం ఎంపీ మిడియం బాబు రావు డిమాండ్ చేశారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఎదుట టి ఏ జి ఎస్ ఆధ్వ ర్యంలో జీవో 49 పత్రాలను దగ్ధం చేసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. సంద ర్భంగా మాట్లాడుతూ టైగర్ కంజర్వేషన్ కోసం ఎలాంటి గ్రామ సభలు జరుప కుండా, షెడ్యూల్ ప్రాంతం రాజ్యాంగ హక్కులను సైతం గౌరవించకుండా 300 పైగా గ్రామాలను ఖాళీ చేసేందుకు వారి భూముల నుండి వెళ్లగొట్టేందుకే ఈ జీవో అని మండి పడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ దారిలోనే ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే విధానం అమలు చేస్తుందని విమర్శించారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం షెడ్యూల్ ప్రాంతాల్లోని గ్రామ సభ పేసా షెడ్యూల్ హక్కులను కాలరాసి ఆ అటవీ లోని ఖనిజా సంపదలను పెట్టుబడి దారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పాజెప్పేందుకు విధానం తీసుకొచ్చింది అందులో భాగంగా ఛత్తిస్ ఘడ్ ప్రాంతం లోని హస్ దే అటవీ ప్రాంతం లోని 4 లక్షల ఎకరాలను ఆదానికి అప్పాజెప్పింది దేశంలో అటవీ ప్రాంతం లోని ఆదివాసీలను అక్కడి నుండి వెళ్లగొట్టి టైగర్ కారిడర్ ల పేరుతో భూములను తీసుకొంటుంది దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో గతంలో కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసీలను భూ నిర్వసితులను చేసి వారికి ఎలాంటి పరిహారం చెల్లించకుండా వారి కుటుంబాలను రోడ్డు మీదికి లాగరాని ఆరోపించారు. అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు వస్తే కేవలం 4 లక్షల ఎకరాల మాత్రమే పట్టాలు ఇచ్చింది ఇంకా 8 లక్షల ఎకరాల భూమి సాగు చేస్తున్న పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్న దాని జాడ లేదని తిరిగి పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయించడం దుర్మార్గం అని తక్షణమే సాగులో ఉన్న పోడు సాగుదారులకి హక్కు పత్రాలు ఇవ్వాలని వారిపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సౌకర్యాలు కల్పంచి ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ ల్యాబ్ టెక్నీషన్ నర్సుల పోస్టులను భర్తీ చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రవికుమార్ ఎర్మ పున్నం కె శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆత్రం తనుష్ ఆత్రం కిష్టన్న, తొడసం శంబు ఉయిక విష్ణు, వృత్తి దారుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ పైళ్ల ఆశయ్య నాయకులు అశోక్ రాజన్న దర్శనాల మల్లేష్ సంకె రవి కుశన్న రాజన్న లంకా రాఘవులు నైతం రాజు కొట్నాక్ సక్కు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ చేసిన

### తాజా మాజీ కౌన్సిలర్ వంగరి సాగరిక రవి



**కాగజ్ నగర్ రూరల్, జూన్ 22 (ప్రజాజ్యోతి):** కొముురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని వార్డ్ నెంబర్ 4 లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను తాజా మాజీ కౌన్సిలర్ వంగరి.సాగరిక రవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పక్క ఇండ్లు నిర్మించాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణిని పకడ్బందీగా అమలు చేస్తుంది అట్టి ఈ కార్యక్రమంలో మా వంతుగా పాలుపంచుకొని మా వార్డ్ లో ఉన్న ఇళ్లు లేని కుటుంబాలకు ఇళ్లు మంజూరు పత్రాలను అందించడం వల్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదవారికి అండగా ఉంటూ వారి ఆశలకు ఆశయాలకు సహకారం చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు మా వార్డ్ అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ.దండే విఠల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# పోట్ల శ్రీనివాస్ యాదవ్ జయంతి సందర్భంగా





## సాయి భోజన్ పంపిణీ

**బెల్లంపల్లి, జూన్ 22(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లిలోబాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వాస్తవ్యులు శ్రీ కీ"శే" పొట్ల శ్రీనివాస్ యాదవ్ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం మధ్యా హ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్- రాజేశ్వరి తెలిపారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాం గులకు, వృద్ధులకు, అనాథలకు,రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు తెలియజేస్తూ, సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంగా,మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో ట్రస్ట్ కొనసాగుతుందని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలియజేస్తూ . ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ సభ్యులు,సేవకులు పాల్గొన్నారు.

# భూమి లావాదేవీలో మోసం, బెదిరింపు కేసు నమోదు




ఆదిలాబాద్‌లో బవిడతలవారీగా చెల్లించిన డ బ్బు తో ప్లాట్ కొనుగోలు
రిజిస్ట్రేషన్ చేయకుండా మో సం చేసిన నిందితులు
మావల పోలీస్ స్టేషన్ లో ము గ్గురిపై కేసు నమోదు, విచారణ
మావల సీఐ కె స్వామి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ లో ఓ భూమి లావాదేవీలో మోసం, బెదిరింపు కే సు నమోదైనట్లు మావల సిఐ కే స్వామి తెలిపారు. విడతల వారీగా చెల్లించిన డబ్బు తో ప్లాటు కొనుగోలు చేయగా రిజి స్ట్రేషన్ చేయకుండా మోసం చేశారని, దీంతో మావల పోలీ స్ స్టేషన్ లో ముగ్గురు పై కేసు నమోదు చేసి విచారణ జరు పుతున్నట్లు సిఐ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా మావల పో లీసులు క్రైం నం. 293/ 2025 కింద ఐపిసి సెక్షన్‌లు 420 (మోసం), 290 (ప్రజా అసౌక ర్యం), 506 (బెదిరింపు) రీడ్ వి త్ 34 ప్రకారం కేసును నమో దు చేశారు. ఈ కేసు 2011లో జరిగిన భూమి కొనుగోలు లా వాదేవీకి సంబంధించిన మో సం,బెదిరింపులపై నమోదైంది. ఆదివారం సాయంత్రం 4 గం టలకు రిక్షా కాలనీ, ఆదిలా బా ద్‌కు చెందిన 46 సంవత్సరాల చేనేత పనిచేసే యములావార్ సవిత అనే మహిళ ఈ ఫిర్యా దు ఇచ్చారు.

ఫిర్యాదు వివరాల ప్రకారం, 2011లో సవిత భర్త యము లావార్ నారాయణ (ఇప్పుడు మరణించినవారు) ఖానాపూర్ లోని కెఆర్ కె కాలనీ, సర్వే నం బరు 68/44లోని ప్లాట్ నం. 114 115ని వి. రజిని (ఆధి నాథ్ భార్య) నుండి రూ. 1,00,000 కి కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని ఆధినాథ్ అతని స హచరుడు అండాల వెంకట స్వామికి విడతలుగా చెల్లించ గా, వీరి ద్దరూ వి.రజినిలు రశీ దులు ఇచ్చారని ఫిర్యాదు దా రు తెలిపారు. ఈ లావాదేవీల న్నీ ఫిర్యాదు దారుడైన ఆమె కుమారుడు యములావార్ ప్రణయ్ కుమార్ సమక్షంలో జ రిగాయని పేర్కొన్నారు. ఫిర్యా దులో ఆమె తెలిపిన మేరకు, 2012లో ఆమె భర్త రోడ్డు ప్ర మాదంలో మరణించారు. అ ప్పటి నుండి తాము భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చే సిన అనేక ప్రయత్నాలు విఫల మయ్యాయి. అభియోగంలో పేర్కొన్నవారు – ఎ1) వి. రజి ని, ఎ2) ఆధినాథ్, ఎ 3) అం డా ల వెంకటస్వామి –తమ బాధ్యతను ఒప్పుకోవడంలేదు. మోసపూరితంగా వ్యవహరి స్తూ పేర్లు మారుస్తూ తప్పించు కుంటున్నారని ఆరోపించారు. తదుపరి, ఆధినాథ్ (ప్రగతి స్కూల్ ప్రిన్సిపల్) తనను అ భ్యంతరకరమైన భాషలో దూ షించి, తన కుమారుడిని తిడు తూ ప్లాట్ రిజిస్ట్రేషన్ విషయా న్ని చర్చించడానికి నిరాకరించా డని ఆమె వాపోయారు.భర్త మరణానంతరం తన కుటుం బం ఆర్థికంగా భావోద్వేగ పరం గా క్షీణించిందని, ఇటువంటి పరిస్థితుల్లో డబ్బు తిరిగి ఇ వ్వాలని చేసిన విజ్ఞప్తులను కూడా వారు పట్టించుకోలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తాము మోస పోయామ ని ఆమె గ్రహించి మిన్న కున్నా రు. ప్రాథమిక సమాచారం ప్రకా రం, ఎ1 (వి. రజిని) ఎ 2 (ఆ ధినాథ్) ఇంతకు ముందు రెం డు సుట్ కేసు లకు సంబం ధించి ముడి పడ్డట్లు అనుమా నాలు ఉన్నట్లు తెలుస్తోంది. మావల పోలీసులు కేసును ద ర్యాప్తు ప్రారంభించారు. దర్యా ప్తులో తదుపరి వివరాలు అం దించబడతాయి అని మావల సీఐ కె స్వామి తెలియజేశారు.

# వాసవి క్లబ్ రజితోత్సవం సందర్భంగా డాన్ టు డస్క్ కార్యక్రమాలు

**ఖానాపూర్ జూన్ 22 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్లో వాసవి క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన రజితోత్సవం సందర్భంగా డాన్ టు డస్క్ ప్రోగ్రామ్ లో భాగంగా ఖానాపూర్ వాసవి క్లబ్ వనిత క్లబ్ల ఆద్వ ర్యంలో వాసవి మాత ఆలయం లో గల గరుడ స్తంభం ఏర్పాటు, 1000 లీటర్ ల వాటర్ ట్యాంకు ఒక వికలాంగునికి నిత్యావసర వస్తువులు, ఇద్దరు రైతులకు సన్మానం, అవసరమైన విత్తనాలు, చెప్పులు కుట్టేవారి ద్దరికీ చెరో నిలువు గొడుగులు అందజేశారు ఖానాపూర్ లో వాసవి క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా క్లబ్బును ముం దుంచి నడిపించిన పాత అధ్యక్షుల అందర్నీ ఈ సందర్భంగా చీఫ్ గెస్ట్ చేతులమీదుగా శాలువాతో సన్మానించారు. ముఖ్య అతిథిగా వివిఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీఎఫ్ అంచూరి శ్రీనివాస్ గవర్నర్ వి ఎన్ గోల్డెన్ స్టార్ గట్టు రాణి వివిఎన్ కేసీజీఎష్ ఎనిమల మనోజ్ కుమార్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వివిఎన్ కే జి ఎఫ్ మానుక రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి ఎన్ కే సి జి ఎఫ్ రావికంటి పవన్ కుమార్ డిస్టిక్ క్యాబినెట్ ఆఫీసర్ డిప్యూటీ గవర్నర్ వివిఎన్‌కేసిజీఎఫ్ మహాజన్ జితేందర్ రీజియన్ చైర్మన్ వివిఎన్‌కెసిజిఎఫ్ కొత్త సునీల్ , జోన్ చైర్మన్ గోలి పద్మజ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిటికెశి రవీందర్, సెక్రటరీ చిటికెశి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎర్ర సుధాకర్ , క్లబ్ ప్రెసిడెంట్ కటకం స్వరూప రాణి, సెక్రెటరీ నీలి శ్రీలత, కోశాధికారి మార రమ క్లబ్ పాత అధ్యక్షులు వాసవి క్లబ్ వనిత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో పీజీ చదివే అద్భుత అవకాశం

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి పట్టణం మరియు పరిసర మండలాల డిగ్రీ పట్టభద్రుల 'పీజీ చదవాలి' అనే కలను సాకారం చేస్తూ స్థానికంగానే రెగ్యులర్ పీజీ చేసే అద్భుత అవకాశం ఈ ప్రాంతానికి దక్కింది. ఉన్నత విద్య అయిన పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) లోని ఎం.కామ్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సులను కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గత విద్యా సంవత్సరం 2024–25 నుంచి అందిస్తున్నారు. ఈ మేరకు ఇక్కడ పీజీ మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు 2025–26 ఈ కళాశాలలో పీజీ చదివేందుకు గాను దరఖాస్తు చేసుకునే సమయం వచ్చింది.

**సిపి గెట్ ద్వారా ఆన్లైన్లో సీటు కేటాయింపు**

ప్రస్తుత 2025–26 విద్యా సంవత్సరానికి గాను పీజీ కోర్సులలో ప్రవేశాలు కల్పించేందుకు గాను కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్–2025ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 18వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు 500 రూపాయల అపరాధ రుసుముతో జూలై 24వ తేదీ వరకు 2000 రూపాయల అపరాధ రుసుముతో జులై 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది ఆయా సబ్జెక్టుల వారిగా ఆగస్టు మొదటి వారంలో ప్రవేశ పరీక్షలు ఉంటాయి. అందులో కనబరిచిన ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయిస్తారు.

**ఈ ప్రాంతం వారికి ఇక్కడే పీజీ చదువు**

ఒకప్పుడు బెల్లంపల్లి పరిసర ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేసిన వారు పీజీ చదవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి ఉండేది. వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లాంటి చోట్లకు వెళ్లి వ్యయ ప్రయాసలు పడేవారు. కానీ ఇప్పుడు కొంతమేరకు ఆ బాధలు తప్పాయి. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ చేసే అవకాశం కూడా గతేడాది నుంచి ప్రారంభం అయింది. బెల్లంపల్లి పట్టణం నుంచి నెన్నెలకు వెళ్లే మార్గంలో తాళ్లగురిజాలకు ముందుగా వచ్చే రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న ఈ కళాశాలలో అనేక డిగ్రీ కోర్సులతో పాటు మూడు పీజీ కోర్సులు కూడా అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయ రెగ్యులర్ పీజీ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్కాలర్షిప్లతో పాటు ఉచిత విద్యను అందిపుచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు తన ఫోన్ నెంబర్ 9959269975లో సంప్రదించాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ దృష్టికి ప్రజా సమస్యల విన్నపం
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరిన జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్



**కొమరం భీం జిల్లా ప్రతినిధి, జూన్ 22 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెలీ పరిష్కారమయ్యే విధంగా చూడాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ దృష్టికి సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో కలిసి విన్న వించారు ఈ సందర్భంగా జిల్లాలో ప్రధానంగా విద్యా రంగ సమస్యలు,వైద్యుల పోస్టులు అదే విధంగా సీజనల్ కాలంలో ప్రజలకు ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉంచే విధంగా జిల్లాలో పెండింగ్ లో ఉన్న బ్రిడ్జిలు ,రోడ్ల నిర్మాణలు పూర్తి అయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమే విధంగా చూడాలని కోరారు.

# మంచి నీళ్ల కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



**బెల్లంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల్ దేవాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ నీళ్లు రాక గత 15 రోజులుగా మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా దళిత వాడల్లో నీళ్లు రాక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి కాసిపేట మండల్ మొత్తం నీరు వచ్చేలా చూడాలని. మహిళలు కోరుతున్నారు. మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రోడ్డుపైన బిందెలతో మహిళలు నిరసన తెలు పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా మండల అధ్యక్షుడు. అటు కాపురం రమేష్. నీలాల జయ. నరసమ్మ. కత్తెరపాక పుష్పలత. స్వప్న లావణ్య. రజిని. కుంద నాయక్. గోడిసెల నర్సమ్మ. జ్యోతి. రాజమ్మ. మోతే లక్ష్మి. మహిళలు పాల్గొన్నారు.

# స్థానిక నాయకత్వ లోపం అభివృద్ధికి శాపం

**స్థానిక నాయకత్వ లోపం అభివృద్ధికి శాపం**
**దశాబ్దాలుగా నష్టపోతున్న**
**పాత ఖానాపూర్ తాలూకా తీరు**
**చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఎలా అన్న**
**చందంగా పోరాటం**



**ఖానాపూర్ జూన్ 22 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పోరాటం మలుపు తిరుగుతోంది . ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత నిర్మల్ జిల్లాలో గల ఖానాపూర్ నియోజకవర్గం స్థానిక నాయకత్వ లోపం వల్లే దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేక అనాధగా మిగిలింది ప్రస్తుత పరిస్థితుల్లో ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాలతో పాటు ప్రజలు నిరాశ నిస్రుహలతో ఉన్నారు అనాదిగా ప్రశ్నించే దమ్ము లేక పెత్తందార వ్యవస్థలో దళారులుగా కలిసి ఉండడంవల్ల నేడు ఈ పరిస్థితి దాపురించిందని ఈ ప్రాంత పుర ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు 1952 లో ఏర్పడిన శాసనసభల్లో అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గం లోనే పొట్నూరు తాలూకాతో సహా ఖానాపూర్ నియోజకవర్గం ఉంది మొదటి ఎమ్మెల్యే కాశీరాం తదుపరి 1957లో గడ్డం నారాయణరెడ్డి అలియాస్ కడెం నారాయణరెడ్డి ఖానాపూర్ పాత తాలూకా చెందిన వ్యక్తి ఎన్నికైన రు తదుపరి 1962లో మొట్టమొదటిసారిగా గోండు ఆదివాసి బిడ్డ విద్యావంతులు కే భీమ్రావు ఎమ్మెల్యే గా ఖానాపూర్కు ఎన్నికయ్యారు. 1967 లో ప్రత్యేక గిరిజన నియోజకవర్గంగా ఏర్పాటుకు తిరిగి భీమ్ రావే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నిక కావడం అనంతరం 1972లో నిర్మల్ నియోజకవర్గంలో ఖానాపూర్ కలిపి పి నర్సారెడ్డి ఎమ్మెల్యేగా ఏకగ్రీవమయ్యారు ఈ రకంగా ఖానాపూర్ వేరే నియోజకవర్గంలో ఉండి వెనుకబడిపోయింది స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన నియోజకవర్గం గా గిరిజన రిజర్వుడు ఖానాపూర్ పేరుతోనే అసెంబ్లీ ఏర్పడి మొట్టమొదటి ఎమ్మెల్యేగా 1978లో అంబాజీ జాదవ్ ఉట్నూర్ షాంపూర్ ప్రాంతం నుండి ఎన్నికయ్యారు పేరుకు గిరిజన నియోజకవర్గం ఖా నాపురైన ఎన్నికల ప్రక్రియ అంతా ఉట్నూర్ డివిజన్లోని జరిగింది తిరిగి 1983లో రెండవసారి అంబాజీ జాదవ్ ఎన్నిక కావడం జరిగింది ఈసారి కూడా ఖానాపూర్ ప్రాంతానికి గుండు సున్నే మిగిలింది ఇది ఇలా ఉంచితే 1985 తెలుగుదేశం ఆవిర్భావం లో అప్పటి తెలుగుదేశం పార్టీ అధినేత నందమూరి తారకరామారావు గోవింద్ నాయక్ టికెట్ ఇవ్వకుండా ఉట్నూరుకు చెందిన జాలం సింగ్ అనే వ్యక్తికి టికెట్ ఇవ్వడం వల్ల ఆయనపై అక్కసుతో ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు సింహాల్లా గర్జించి న్యాయవాది అయిన గోవిందా నాయక్ లక్షట్ పేట నియోజక వర్గ వాసి విద్యావంతుడు న్యాయవాదిని ఇండిపెండెంట్గా నిలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం ఆవిర్భావాల్లోనే సంచలనం సృష్టించిన ఖానాపూర్ నియోజకవర్గ గడ్డ సింహంలా గర్జించి నేడు ఖానా" "పూర్" అనే పదానికి దగ్గరయింది తిరిగి 1989లో తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీనిచ్చిన స్వల్ప మెజార్టీతో కొట్నాక్ భీమారావు ఖానాపూర్ నియోజకవర్గంలో గెలుపొందారు మొట్టమొదట నియోజకవర్గంలో గిరిజన శాఖ మంత్రిగా పనిచేశారు ఇలా ప్రతిసారి 1952 నుండి 2024 వరకు ఖానాపూర్ పాత తాలూకా వ్యక్తులు పోటీలో నిల్వకపోవడం గడచిన దశాబ్ద కాలంలో స్థానికులుగా లేని ఎమ్మెల్యేలే గెలవడం తిరిగి 30 ఏళ్ల తదుపరి కాంగ్రెస్ పార్టీ తరపునఅక్కడి వాసులే గెలవడం జరిగింది అయినా స్థానిక నాయకత్వం ఇంకా ఆ పార్టీ ఈ పార్టీ విభేదాలు తీయడం అన్ని పార్టీల నుండి వాళ్లు వలస రావడం పోరాటం చేస్తామనడం హాస్యాస్పదం స్థానికంగా ఉండి మీరు సాధించింది ఏంటి మీ పాత తాలూకాలో ఎక్కడ ఏముందో మికే తెలియదు అధికారంలో ఉన్న వాళ్లను తప్పు పట్టడం తప్ప మీ దగ్గర పాత తాలూకా డాటా ఉన్నది ఏంటి బడి ఉందా గుడి ఉందా ప్రభుత్వ భూమి ఉందా భూమికి సంబంధించిన దొంగలు ఉన్నారా దొరలు ఉన్నారా ఒక్కసారి ఆత్మవంచన చేసుకోవాలని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఆ కాలమంతా మాన్యువల్ అయితే నేటి కాలం కంప్యూటర్ యుగమైన స్థానిక నాయకుల అలసత్వం ఈ ప్రాంతనికి దురదృష్టకరంగా మారింది ఈ ప్రాంత స్థానిక నాయకత్వ లోపం పిరికితనం బానిసత్వం కొట్టినట్టు కనిపిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు అప్పటినుండి ఇప్పటివరకు ఈ ఖానాపూర్ పాత తాలూకా స్థానిక నాయకత్వం అధికారంలో ఉన్న అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులకు వత్తాసు పలకడం తప్ప స్వసంత్రంగా తమ ప్రాంతంలో పనిచేసే సత్తా కనపడకపోవడం దారుణం అని ప్రజలు అంటున్నారు దశాబ్దాలు తిరిగేసిన ఖానాపూర్ కు ఈ ప్రాంత నాయకులు ఒరిగి చేసింది ఏమీ లేదు 50 ఏళ్లుగా ఖానాపూర్ లో డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గుచేటు ఫైర్ స్టేషన్ బస్సు డిపో లేకపోగా ఉన్న ఖానాపూర్ పాత తాలూకా రైతాంగ సదర్మాట్ ఆయకట్టు ప్రాజెక్టును నిర్మల్ పక్క నియోజకవర్గానికి తీసుకెళ్లి కట్టడం జరిగిన కండ్లు అప్పగించి చూసిన ఈ స్థానిక నాయకుల నేడు పోరాడుదాం అంటున్నారని విమర్శిస్తున్నారు గతంలో ఆసిసాబాద్ నిర్మల్ లక్షాటిపేట నియోజకవర్గాల్లో ఉన్న ఖానాపూర్ కు ఒరిగిందేమీ లేదని 1978లో స్వయం గా ప్రత్యేక ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంగా ఏర్పడిన నాటినుండి నేటికీ ఊరగబెట్టిందేమీ లేదని నాయకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా స్థానిక నాయకత్వం తాబేదు తారుతనం మాత్రం మారడం లేదని ఇక్కడికి వలస వచ్చిన నాయకులు వందలాది ఎకరాలు భూములతో పాటు కోట్లాది రూపాయల ఆస్తులు నగదు సంపాదించుకున్న స్థానికంగా ఉన్న నాయకులు లొట్టలు వేసుకోవడం తప్ప చేసింది ఏమి లేదని విమర్శిస్తున్నారు ఖానాపూర్ ప్రాంతంలో గల బీసీ హాస్టల్ అద్దె భవనం జ్యోతిబా పూలే బాలికల,బాలుర పాఠశాల కళాశాల గ్రంథాలయం సబ్ రిజిస్ట్రేషన్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంఅద్దె భవనలలో ఉంటే శిథిల వ్యవస్థలో వెక్కిరిస్తున్న రెవెన్యూ కార్యాలయం పదేళ్లుగా నిర్మాణంలోనే ఉన్న పశువుల ఆసుపత్రి సదర్ మాట్ కెనాల్ ఇరిగేషన్ కార్యాలయం ఇలా ఒక్కొక్కటి చెప్పుకుంటూ పోతే స్థానిక నాయకత్వానికి సిగ్గుచేటని పాత తాలూకా వాసులు వ్యాఖ్యానిస్తున్నారు ఎంతసేపు స్వార్థ ప్రయోజనాలు స్వార్థ పైరవీలు స్వార్థ సంపాదన తప్ప ఈ ప్రాంత అభివృద్ధిపై కన్నేసిన ఒక్క మగాడు పాత ఖానాపూర్ తాలూకాలో లేకపోవడం ఈ ప్రాంత దురదృష్టం అన్నారు .వచ్చే అభివృద్ధి పనులు తెలవదు యేటప్పుడు పోరాడుదాం అంటారని స్థానిక నాయకత్వానికి ఎంతవరకు సమంజసంఅని బాహాటంగా ప్రజలు విమర్శిస్తున్నారు ఒక్కసారి ఆత్మవంచన చేసుకొని స్థానిక ప్రజా ప్రతినిధులు దశాబ్దాలుగా అధికారంలో ఉండి ప్రజలనుండి సంపాదించిన ధనాన్ని దోచుకొని దాచుకొని ఇప్పుడు దోబూచులాడడం ఎంతవరకు సమంజసం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అభివృద్ధి చేజారి పోయాక తమ పేరు కోసం తమ ప్రతిష్ట కోసం తమ పంతం కోసం అఖిలపక్షం పోరాటాలు హాస్యాస్పదం అని పరిశీలకులు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా ఖానాపూర్ పాత తాలూకా కడం పెంబి దస్తురాబాద్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని కాక్షించి పార్టీలను అఖిలపక్షాలను పక్కనపెట్టి ఇతర ప్రాంతాల ప్రస్తావన లేకుండా అభివృ వృద్ధిఎద్యే యంగా పని చేయాలని పాత తాలూకా వాసులు కోరుతున్నారు.

---

## పోలీస్ కానిస్టేబుల్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజాజ్యోతి) :** ఆదిలా బాద్ జిల్లా ఉట్నూర్ మండలం లింగోజీ తాండ గ్రా మానికి చెందిన పోలీస్ కాని స్టేబుల్ పద్మావత్ ప్రకాష్ ఆది వారం ఉదయం గుండె పోటు తో మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ ఆత్రం సు గుణక్క వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి, అంత్యక్రియలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కానిస్టేబుల్ పద్మావత్ ప్ర కాష్ విధి నిర్వహణ కోసం ఆది లాబాద్ వెళ్తుండగా బస్సులో గుండెపోటుతో మృతి చెంద డం బాధాకరమని, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా అందే సహాయాన్ని త్వ రగా అందేలా చూస్తానని సుగు ణక్క తెలిపారు. సుగుణక్క వెంట సంతోష్ జాదవ్, తి త్రే గోవింద్, గేడం శ్రీధర్ తదితరులు ఉన్నారు.

---

## సబ్సిడీ సిలిండర్‌తో సిఎన్‌జీ వాహనాలకు

# గ్యాస్ నింపితే కఠిన చర్యలు

**వాహనాలకు అనధికారికంగా గ్యాస్ సిలిండర్‌తో సిఎన్‌జీ నింపడం చట్ట వ్యతిరేకం**
**గ్యాస్ నింపే పరికరం, ఒక గ్యాస్ సిలిండర్ స్వాధీనం**
**ఒకరిపై టూ టౌన్ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు**
**ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు**
**పరిశీలించిన డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజా జ్యోతి):** సబ్సిడీ సిలిండర్ తో సీఎన్జీ వాహనాలకు గ్యాస్ నింపితే కఠిన చర్యలు తీసు కుంటామని, వాహనాలకు అనధికారి కంగా గ్యాస్ సిలిండర్ తో సీఎన్జీ నింపడం చట్ట విరుద్ధం అని, గ్యాస్ నింపే పరికరం, ఒక గ్యాస్ సిలిండర్ స్వాదీనం చేసుకుని ఒకరి పై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమో దు చేసినట్లు సిఐ సి హెచ్ కరు ణా కర్ రావు ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరి ధిలో భుక్తాపూర్ చట్ట వ్యతిరే కంగా ప్రభుత్వం ద్వారా సబ్సిడీతో తీసుకున్న సిలిండర్ ద్వా రా అనధి కారికంగా సీఎన్జీ వాహనాలలో గ్యాస్ ను నింపుతు న్నారనే సమాచారంతో ఆది లాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణా కర్ రావు దాడి చేయగా నింది తుడు ఎండి మోబిన్(32) కాజా ఆటో డ్రైవర్ ఇందిరమ్మ కాలనీకి చెం దిన వ్యక్తి పై ఆదిలా బాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సంఘటన స్థలంలో సిఎన్జి వాహనాలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ద్వారా నింపే పరిక రాన్ని, ఒక గృహ అవసరాలకు విని యోగించే సిలిండర్ ను స్వాధీనం చేసుకో వడం జరిగిందని తెలిపారు. వీటి అన్నింటిని అంశాలను ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పరిశీలించారు. చట్ట వ్యతి రేక కార్యకలాపాలపై పాల్గొనే వారిపై, అనుమతులు లేకుం డా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకో బడుతున్నాయని హెచ్చరిం చారు. గృహ అవసరాలకు వి నియోగించే సిలిండర్‌తో చట్ట వ్యతిరేకంగా సిఎన్జి వాహనా లలో గ్యాస్‌ను నింపు తున్న వారిపై కేసులు నమోదు చే య బడతాయని హెచ్చరించారు.

